క్లుప్తంగా

రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీలో 'ఉమ్మడి పశ్చిమ' జట్టుకు కాంస్యం

చాగల్లు: స్కూల్ గేమ్స్ అండర్ -14 బాలికల రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జట్టు కాంస్య పతకం సాధించింది. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకూ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీలో నిర్వహించిన జోనల్ అండర్ -14 బాలికల వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జట్టు ఈ ఘనత సాధించింది. కాంస్య పతకం సాధించిన ఈ జట్టులో చాగల్లు విద్యార్థిని ఎస్.రోజ ప్రవల్లిక కూడా సభ్యురాలని చాగల్లు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి.వీర్రాజు మంగళవారం తెలిపారు.

సెపక్ తక్రా పోటీల విజేతలు 'పశ్చిమ' జట్లు



సెపక్ తక్రా ఉమ్మడి పశ్చిమ జిల్లా జట్టు సభ్యులైన రామన్నపాలెం విద్యార్థినులు

దేవరపల్లి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) సెపక్‌తక్రా అండర్- 14, 17 బాలికల విభాగాల్లో ఈ నెల 10 నుంచి 12 వరకూ విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీల్లో ఉమ్మడి పశ్చిమ జిల్లా జట్లు విజయం సాధించాయి. అండర్- 14 విభాగంలో ప్రథమస్థానం, అండర్ -17 విభాగంలో ద్వితీయస్థానం సాధించారు. అండర్ -14 జిల్లా జట్టులో దేవరపల్లి మండలం రామన్నపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు మంచిలి జయశ్రీ , మంచిలి లాస్య సభ్యులుగా ఉన్నారు. అండర్- 17 విభాగంలో మిరియాల మహాలక్ష్మి, ఎస్కే మనీషా బేగం సభ్యులుగా ఉన్నారు. ప్రధానోపాధ్యాయుడు పేరం రవీంద్రనాథ్, పీడీ టి. సరస్వతి మంగళవారం ఈ విషయం తెలిపారు.

1,987 కిలోల పీడీఎస్ బియ్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యంతో పౌరసరఫరాల శాఖ అధికారులు, పోలీసులు

నిడదవోలు రూరల్: మండలంలోని కలవచర్ల గ్రామంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు నిడదవోలు సివిల్ సప్లై డీటీ ఎం .అనిల్ మంగళవారం తెలిపారు. డి.ముప్పవరానికి చెందిన జల్లు సత్యనారాయణకు చెందిన పౌల్ట్రీ ఫారంలో కోళ్లమేతకు వీలుగా నూక చేసేందుకు 1,987 కేజీల పీడీఎస్ బియ్యాన్ని నిల్వ చేసినట్టు సమాచారం అందింది. అక్కడకు వెళ్లి తనిఖీ చేసిన సివిల్ సప్లై అధికారులు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. డీటీ అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పౌల్ట్రీ యజమాని సత్యనారాయణపై కేసు నమోదు చేసినట్టు సమిశ్రగూడెం ఎస్సై షేక్ సుభానీ చెప్పారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



ఉండ్రాజవరంలో సర్పంచ్ మెండే వెంకట్రావు జాతీయ పతాకావిష్కరణ

చాగల్లు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు చాగల్లు, చంద్రవరం గ్రంథాలయాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. చాగల్లులో సర్పంచ్ మనశ్శాంతి జాతీయ పతాకావిష్కరణ చేశారు. గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యత గురించి వివరించారు.ఎంపీటీసీ సభ్యులు ఉన్నమట్ల విజయకుమారి, సానబోయిన అర్జునుడు, గ్రంథాలయాధికారి గద్దే శ్రీనివాసరావు పాల్గొన్నారు. చంద్రవరంలో ప్రారంభోత్సవ వేడుకకు జెడ్పీటీసీ సభ్యురాలు గారపాటి విజయదుర్గ, శ్రీనివాస్ హాజరై పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సర్పంచ్ మద్దిపాటి శ్రీరామమూర్తి, ఏఎంసీ డైరెక్టర్ ఎల్లే నాగేశ్వరరావు, మద్దిపాటి కోదండరాం, గ్రంథాలయ అధికారి సుమన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: స్థానిక శాఖా గ్రంథాలయంలో సర్పంచ్ మెండే వెంకట్రావు జాతిపిత గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, జాతీయ పతాకావిష్కరణ చేశారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ జె.చంద్రప్రసాద్ భారత తొలి ప్రధాని నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేశారు. వాడ్రేవు సుందరరావు జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం వి.విశ్వప్రసాద్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు ఆకెళ్ల శ్రీనివాసు, గ్రంథాలయ నిర్వాహకుడు జి.కృష్ణారావు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నిడదవోలు మండలం కాట కోటేశ్వరంలో సంక్షేమ పథకాలపై వైఎస్సార్ సీపీ శ్రేణుల అవగాహన ర్యాలీ



ఉండ్రాజవరం మండలం పాలంగిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య



దేవరపల్లి-2 సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దుర్గారావు తదితరులు



గోపాలపురం మండలం చిట్యాలలో డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ తదితరులు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా..

- జగన్ నాలుగున్నరేళ్ల పాలన
- మళ్లీ ఆయననే గెలిపించండి
- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- పలు సచివాలయాల పరిధిలో పండుగలా 'వై ఏపీ నీడ్స్ జగన్'



కాపవరంలో డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



చాగల్లులో పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు

పెరవలి: సంక్షేమం, అభివృద్ధి అనేవి రెండు కళ్లలా భావించి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత నాలుగున్నరేళ్ల పాలన సాగించారని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. అందుకే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కాపవరం సచివాలయం వద్ద మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ గ్రామస్తులకు సంక్షేమ పథకాల ద్వారా రూ.44 కోట్లు, గ్రామాభివృద్ధి పనులకు రూ.25.52 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ల సత్యనారాయణ, జేసీఎస్ మండల శాఖ అధ్యక్షుడు రామగుడుల సూర్యనారాయణ, సర్పంచ్ బంటుమిల్లి రత్నాజీరావు, పాట్టి రాంబాబు, బీరా రాజు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: కాట కోటేశ్వరం గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కాటకోటేశ్వరంలో రూ.23.78 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.6.73 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన సమాచార బోర్డులను సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్సార్ సీపీ స్థూపం వద్ద పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం గ్రామంలోని తటస్థ ఓటర్లతో మాట్లాడి రాష్ట్రానికి సీఎం జగన్ చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.తర్వాత కార్యకర్తలతో కలిసి పార్టీ ప్రధాన నాయకుల ఇళ్ల వద్ద వైఎస్సార్ సీసీ జెండాలను ఎగురవేశారు. పార్టీ ముఖ్యనాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేసి పల్లె నిద్ర చేశారు. వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి రామచంద్రరావు, కోసూరి అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు పెనుగుర్తి రాము, సొసైటీ అధ్యక్షులు గుంటుపల్లి కృష్ణమూర్తి, యాళ్ల రామారావు, నాయకులు మానుకొండ చంద్రబాబు, పోలిరెడ్డి శివరామకృష్ణ, తిరుమలశెట్టి అయ్యప్ప, కార్యదర్శ బి.మనోజ్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య అన్నారు. మండలంలో పాలంగి సచివాలయం వద్ద సర్పంచ్ బొక్క శ్రీనివాసు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సచివాలయం పరిధిలోని ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించే బోర్డును ఏఎంసీ వైస్ చైర్మన్ వేలిచేటి జానకిరామయ్య ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను జెడ్పీటీసీ సభ్యుడు భాస్కరరామయ్య ఆవిష్కరించారు. నాయకులు రాత్రి ఆ గ్రామంలో పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, పాలంగి సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్దార్థ రాజు, వైస్ ఎంపీపీ చెట్టి నవీన్, వార్డ్ మెంబర్లు బస్వా ఏసుబాబు, మేళం చిరంజీవి, కేత సత్తిపండు, టేకు నాగేంద్ర, కొల్లి రాంబాబు, నేకూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: దేవరపల్లి-2 గ్రామ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ కేవీకే దుర్గారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని, జగనన్న ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల మధ్య గల వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఎంపీపీ దుర్గారావు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు ఆవిష్కరించారు. గ్రామ సచివాలయం సమీపంలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని కూచిపూడి సతీష్ ఆవిష్కరించారు. సర్పంచ్ కడిమి వీరకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు పాట్టి స్వర్ణలత, ఎంపీటీసీ సభ్యురాలు పల్లికొండ రామలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ల చైర్మన్ కుసులూరి వెంకట సతీష్, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం: మండలంలోని చిట్యాల సచివాలయం వద్ద నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగనమోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, జేసీఎస్ మండల కన్వీనర్ తానింకి సత్యనారాయణ, నాయకులు పీతల ప్రసాద్, ముచ్చికర్ల రవి, పెనుగొండ బాలాజీ, గద్దే సత్యనారాయణ, ఎంపీడీఓ ఆర్. శ్రీదేవి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లు: చాగల్లు-4 సచివాలయ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సచివాలయం వద్ద ప్రజలకు అందించిన సంక్షేమ వివరాలతో కూడిన సమాచార బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేశారు. వై ఏపీ నీడ్స్ బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. పార్టీ నాయకుల ఇళ్లవద్ద జెండాలను ఎగుర వేసి పల్లె నిద్ర చేశారు. కార్యక్రమంలో పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, మండల శాఖ గౌరవాధ్యక్షుడు, అధ్యక్షుడు జుట్టా ఏడుకొండలు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ ఊబా దుర్గారావు, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, ఉప సర్పంచ్ మేకా రాజు, ఎంపీటీసీలు ఎస్.అర్జునుడు, ఎస్‌కె పాషా, గెడా శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: పేదల సంక్షేమమే ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, మళ్లీ ఆయనే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం దూబచర్ల-2 సచివాలయం పరిధిలోని అయ్యవరం గ్రామంలో సర్పంచ్ గుడిశే వీరాస్వామి, ఎంపీటీసీ సభ్యురాలు మారుబోయిన సత్యవతి అధ్యక్షతన జరిగింది. గ్రామంలో రూ.11.25 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు ఎంపీడీఓ రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బంక అప్పారావు, ముప్పిడి వెంకటరత్నం, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చుక్కా నరసింహారావు, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలంలోని తిరుగుడుమెట్ట గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వల్లభసెట్టి గంగా భవాని, వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు వల్లభశెట్టి చిన్ని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సచివాలయం వద్ద ఇప్పటి వరకూ ఈ గ్రామ ప్రజలకు చేకూరిన లబ్ధి, చేసిన అభివృద్ధిని తెలిపే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సందర్శన చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు, ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు వల్లభశెట్టి చిన్ని, తోట రామకృష్ణ, కొమ్మిరెడ్డి పరశురామారావు, సిద్ధం శెట్టి కృష్ణ, యాళ్ల బాబురావు, సిర్రా గంగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధి



పెనకనమెట్టలో మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి తానేటి



ఉండ్రాజవరంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

- పెనకనమెట్టలో హోం మంత్రి వనిత, ఉండ్రాజవరంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు గడప గడపకూ..

కొవ్వూరు: కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిని చేకూరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని పెనకనమెట్ట గ్రామంలో మంగళవారం మూడో రోజు ఆమె గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలసి మంత్రి వనిత ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని వివరించారు. సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని ప్రజలను కోరారు. ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, జెడ్పీటీసీ సభ్యురాలు బొంతా వెంకటలక్ష్మి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, సొసైటీ మాజీ అధ్యక్షుడు ముదునూరి నాగ రాజు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చొటుపల్లి వీరన్న, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, నాయకులు నల్లాకుల సత్యనారాయణ, ఉప్పలూరి సూరిబాబు, వరిగేటి సుధాకర్, తోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

ఉండ్రాజవరం: ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. ఉండ్రాజవరం గ్రామంలోని నిమ్మ తోటలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు పలు గృహాలను సందర్శించి ఆయా ఇళ్లల్లోని వారిని పలకరించారు. గత నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలు పొందిన వివిధ పథకాల లబ్ధిని వివరించారు. అర్హులైనప్పటికీ సాంకేతిక కారణాలతో పథకాల ఫలాలు అందని వారిని గుర్తించి, వారికి కూడా వర్తింప జేసేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి తాను గడప గడపకూ పర్యటిస్తున్నట్లు తెలిపారు. సమర్థవంతమైన పాలనతో ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేలు చేస్తున్నా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మెండే వెంకట్రావు, వైస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ, సొసైటీ అధ్యక్షుడు సంకురాత్రి సుబ్బారావు, వార్డ్ మెంబర్లు గుమ్మడి భాగ్యశ్రీ, వి.కల్పనా దేవి, ఊబా మంగ, దోనేపూడి సుధాకర్, నాగళ్ళ రాజేష్ పాల్గొన్నారు.



కొవ్వూరు మండలం పెనకనమెట్ట గ్రామంలో మంగళవారం సిమెంటు రోడ్డును ప్రారంభిస్తున్న రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు. చిత్రంలో హోం మంత్రి తానేటి వనిత, వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

సారా, మద్యంతో మహిళ అరెస్టు

కొవ్వూరు: పట్టణంలో రాజీవ్ కాలనీకి చెందిన చేపల వీరమ్మ అనే మహిళను మంగళవారం సారా కేసులో అరెస్ట్ చేసినట్టు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వీటీవీ సత్యనారాయణ తెలిపారు. నిందుతురాలి వద్ద రెండు లీటర్ల సారా, 18 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

మానవత సంస్థకు విరాళం

నల్లజర్ల: మండలంలో మానవత సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు మెచ్చి అచ్చన్నపాలెం మాజీ సర్పంచ్ జాలపర్తి సత్యనారాయణ మంగళవారం ఆ సంస్థకు రూ.25 వేలు విరాళంగా అందజేశారు. మానవత సంస్థ జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ కండెపు వెంకట సూర్యనారాయణకు అచ్చెన్నపాలెంలో ఈ చెక్కును అందజేశారు. మానవత సంస్థ సభ్యులంతా జాలపర్తి సత్యనారాయణ, వీరరాఘవమ్మ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మానవత సంస్థ మండల శాఖ అధ్యక్షుడు ఐడీవీ అప్పారావు, వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

నిడదవోలు రూరల్: కోరుమామిడి గ్రామానికి చెందిన ప్రత్తిపాటి రాజు (32) కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. సమిశ్రగూడెం ఎస్సై షేక్ సుభానీ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. కోరుమామిడి రెవెన్యూ పరిధిలోని అమ్మేపల్లి శివారున ఉన్న పామాయిల్ తోటలో గెడ కర్రకు రాజు కత్తి కట్టి గెలలు కోస్తున్నాడు. ఆ కత్తి ప్రమాదవశాత్తూ విద్యుత్ వైర్లకు తగలడంతో షాక్‌కు గురై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. అతడి భార్య శిరిష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుభానీ చెప్పారు.

నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- సుభద్రపాలెంలో ఎండిపోయిన వరి పైరు పరిశీలన

నల్లజర్ల: సకాలంలో నీరందక ఎండిపోయిన తాడిపూడి లిఫ్ట్-2 పరిధిలోని సుభద్రపాలెంలోని వరి పైరును వ్యవసాయ శాఖ అధికారులతో కలసి మంగళవారం ఉదయం గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పరిశీలించారు. పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న పంటను చూస్తూనే జిల్లా కలెక్టర్ మాధవికి ఎమ్మెల్యే పరిస్థితిని మాట్లాడారు. సుమారు 200 ఎకరాల విస్తీర్ణంలోని వరి పంటకు నష్టం జరిగినట్టు వివరించారు. పంట వేసిన మొదట్లోనే కలెక్టర్‌తో మాట్లాడి కాలువ పూడిక తీతకు రూ.5 లక్షలు, తాను మరో రూ.3 లక్షలు గ్రాంటుగా ఇచ్చామని ఎమ్మెల్యే తలారి తెలిపారు. అయినప్పటికీ ఆయకట్టు శివారు భూములకు నీరు అందలేదన్నారు. కాలువల్లో జంగిల్ క్లియరెన్స్ సక్రమంగా జరగక పోవడం ఇందుకు కారణమన్నారు. రెండో మోటార్ ఆన్ చేస్తే గట్లు తెగిపోతున్నాయని అధికారులు చెబుతున్నప్పటికీ, ఆయకట్టు రైతులకు నీరందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం అందించాలని కలెక్టరు, వ్యవసాయ శాఖ జేడీలకు వివరించారు. ప్రారంభంలో కొద్దిగా నీళ్ళు రావడంతో రైతులు నాట్లు ప్రారంభించారని వర్షాలు అంతంత మాత్రంగా ఉండడంతో చివరి దశలో నీరందక పంట ఎండిపోయిందని రైతు కరుటూరి శ్రీధర్ ఎమ్మెల్యేకు వివరించారు. ముందస్తుగానే కాలువ పూడిక తీత పనులతో పాటు గట్లు పటిష్ట పరిచే పనులను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.వ్యవసాయాధికారి కమల్‌రాజ్, రైతులు పెండ్యాల వీరరాఘవులు, సింహాద్రి శ్రీను, రుద్రబోయిన వెంకటేశ్వరరావు, చిల్లా సూరిబాబు తదితరులు ఉన్నారు.

సురక్షలో 200 మందికి వైద్య పరీక్షలు



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

గోపాలపురం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల వల్ల ఎంతో మంది పేదలు వ్యాధుల బారి నుంచి కోలుకుంటున్నారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని వాదాలకుంట సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రాడు మాట్లాడుతూ దేశంలోని ఏరాష్ట్రంలోనూ అమలు చేయలేని అద్భుతమైన పథకాలను ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో 200 మంది రోగులకు వైద్యులు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. వారికి ఉచిత మందులు పంపిణీ చేసినట్టు డాక్టర్ కె. శ్రీనివాస్ తెలిపారు. వారిలో 12 మంది రోగులకు గుండె, కంటి, ఎముకలకు సంబంధించి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ఆసుపత్రులకు రిఫర్ చేశారు. శిబిరంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలకు కాకులపాటి లలిత, సర్పంచ్ జొన్నకూటి మణెమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు గెడ అమ్మన్నబాబు, సురేష్, తహసీల్దార్ బి.రవీంద్రనాథ్, ఎంపీడీఓ ఆర్. శ్రీదేవి పాల్గొన్నారు.

కొవ్వూరు సీహెచ్‌సీకి రూ.15 లక్షల సామగ్రి

విరాళంగా అందించిన అవంతి ఫౌండేషన్



ఆస్పత్రికి పరికరాలు అందిస్తున్న అవంతి ఫౌండేషన్ చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్

కొవ్వూరు: పేదలకు మెరుగైన వైద్య సేవలందించేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని అవంతీ ఫీడ్స్ అధినేత అల్లూరి ఇంద్రకుమార్ కోరారు. అవంతి ఫౌండేషన్ తరపున కొవ్వూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన రూ.15 లక్షల విలువైన ఫర్నిచర్, యంత్ర పరికరాలను మంగళవారం ఆయన అందజేశారు. వాటిలో ఆల్ట్రా స్కానింగ్ మెషీన్, రెండు మల్టీ పారా మానిటర్స్, నాలుగు స్టాండ్ బీపీ ఆపరేటర్స్, ఆపరేషన్లకు వినియోగించే టేబుల్, నాలుగు ఆఫీస్ డెస్కలు, నాలుగు కుర్చీలు ఉన్నాయి. భవిష్యత్తులోనూ ఈ ఆసుపత్రికి మెరుగైన సౌకర్యాల కల్పించేందుకు తమ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎస్. సనత్ కుమారి, అవంతి ప్రాజెక్ట్ డైరెక్టర్ అల్లూరి కావ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.సాయికిరణ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు నగ్గలపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గోష్పాద క్షేత్రం.. కార్తిక శోభితం



కొవ్వూరు గోష్పాద క్షేత్రం వద్ద గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



చాగల్లు మండలం బ్రాహ్మణగూడెంలోని బాలరామలింగేశ్వరస్వామి వారు

కొవ్వూరు: పవిత్ర కార్తిక మాసం ప్రారంభమైంది. తొలి రోజైన మంగళవారం గోదావరి తీరాన ఆధ్యాత్మికత వెల్లి విరిసింది. పుణ్య గోదావరి నదిలో స్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్త జనంతో స్థానిక గోష్పాద క్షేత్రం జన సంద్రమైంది. తెల్లవారు జాము నుంచే భక్తులు భారీగా తరలి వచ్చారు. వాస్తవంగా దీపావళి మరుసటి రోజు నుంచే కార్తిక మాసం ప్రారంభం కావాలి. ఈ ఏడాది అమావాస్య తగులు, మిగులు రావడంతో మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో కార్తిక మాసం మొదలైంది. నదిలో కార్తిక స్నానాలు ఆచరించిన మహిళలు నది ఒడ్డునే దీపాలు వెలిగించి పూజలు చేశారు.అనంతరం నదిలో అరటి దిన్నెలపై దీపాలను విడిచిపెట్టారు. క్షేత్రంలో సుందరేశ్వరస్వామిని దర్శించుకుని ఆలయంలో దీపారాధనలు చేశారు.

చాగల్లు: కార్తిక మాసం ప్రారంభం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచి శివాలయాలకు భారీగా భక్తులు తరలి వచ్చారు. చాగల్లు రాజరాజేశ్వరి స్వామి, బ్రాహ్మణగూడెం బాలరామలింగేశ్వరస్వామి, చిక్కాల, కలవలపల్లి, ఊనగట్ల, మార్కొండపాడు ఉమామార్కండేయ స్వామి ఆలయాల్లో భక్తులు విశేష పూజలు నిర్వహించారు.

అన్న సమారాధన

దేవరపల్లి: కార్తిక మాసం ప్రారంభం కావడంతో మంగళవారం మండలంలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునే మహిళలు జలాశయాల్లో స్నానాలు ఆచరించి, ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించి, కార్తిక దీపాలు విడిచి పెట్టారు. శివనామ స్మరణతో శివాలయాలు మార్మోగాయి. కార్తిక మాసం ప్రారంభం కావడంతో దేవరపల్లి-గోపాలపురం రోడ్డులోని అభయాంజనేయస్వామి ఆలయం వద్ద దాతల సహకారంతో భారీ అన్నసమారాధన నిర్వహించారు.